## క్లుప్తంగా

### నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

హసన్‌పర్తి: నాగారం, మల్లారెడ్డిపల్లి, ఎల్లాపురం, దేవన్నపేట సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో శనివారం ఉదయం 8.30గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ గంగారెడ్డి తెలిపారు. ఈమేరకు వినియోగదారులు సహకరించాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

### 16న రాఘవేంద్ర స్వామి జన్మదినం

హన్మకొండ: హనుమకొండ పరిమల కాలనీలోని రాఘవేంద్ర స్వామి దేవాలయంలో ఈనెల 16న స్వామి వారి జన్మదిన మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు పరిమల కాలనీ రాఘవేంద్రస్వామి మఠం వ్యవస్థాపకుడు రమామణి కృష్ణమూర్తి తెలిపారు. ఆ రోజు ఉదయం 5గంటలకు సుప్రభాతం, 6గంటలకు నిర్మాల్య విసర్జనం, 8గంటలకు అష్టోత్తరం, 8.30కు పాదపూజ, కనకాభిషేకం, అర్చన, 9.30 గంటలకు పంచామృత అభిషేకం, 11.30కు రథోత్సవం, మధ్యాహ్నం 12.30 గంటలకు మహా నివేదన హస్తోదకం, మహా మంగళహారతి తీర్థప్రసాదం కార్యక్రమాలు ఉంటాయని ఆయన ఒక ప్రకటనలో వివరించారు. అదేవిధంగా ప్రతీ గురువారం సాయంత్రం 7గంటలకు రాఘవేంద్రస్వామి రథోత్సవం జరుగుతుందని వివరించారు. ప్రతి పౌర్ణమి రోజు ఉదయం 9గంటలకు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం జరుపనున్నట్లు చెప్పారు. సేవా, పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలనే ఆసక్తి గల భక్తులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

### జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికైన దివ్యకు సన్మానం



విద్యారణ్యపురి: హనుమకొండలోని ఎస్సీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొంది హైకోర్టులో జూనియర్ అసిస్టెంట్‌గా నియమితులైన మొలుగూరు దివ్యను వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్.నాగరాజు సన్మానించారని స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ కొంగర జగన్మోహన్ శుక్రవారం తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యను అభినందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

### అన్ని విధాలుగా సహకరిస్తా..



ఎమ్మెల్యేకు బొకే అందజేస్తున్న పాస్టర్లు

హసన్‌పర్తి: పాస్టర్లకు అన్ని విధాలుగా సహకరిస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు భరోసా ఇచ్చారు. జీసస్ హసన్‌పర్తి మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నాగరాజును శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు బొకే అందించారు. క్రిస్టియన్ల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో జీసస్ హసన్‌పర్తి మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు పెండ్యాల గిద్యోన్, వైస్ ప్రెసిడెంట్ పెండ్యాల వరుణ్, జనరల్ సెక్రటరీ మోసెస్, జాయింట్ సెక్రటరీ తిమోతి, ట్రెజరర్ సామ్యేల్ తదితరులు పాల్గొన్నారు.

### 'ప్రవీణ్‌కుమార్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం'

కేయూ క్యాంపస్: బీఆర్‌ఎస్ పార్టీతో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్‌ఎస్.ప్రవీణ్‌కుమార్ పొత్తు పెట్టుకోవడాన్ని స్వాగతిస్తున్నట్లు బీఎస్‌ఎఫ్ కేయూ ఇన్‌చార్జ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బొట్ల మనోహర్ తెలిపారు. కేయూలో సంఘం సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పొత్తులు సహజమని, భావసారూప్యత గల పార్టీలతో పొత్తు పెట్టుకోవడం సమంజసమే అన్నారు. సమావేశంలో బీఎస్‌ఎఫ్ కేయూ బాధ్యులు పృథ్వీరాజ్, అఖిల్‌యాదవ్, సృజన్, వేణు, భరద్వాజ్, వెంకటేష్ పాల్గొన్నారు.

### ఏనుమాముల ఇన్‌స్పెక్టర్‌గా పులి రమేష్



వరంగల్: ఏనుమాముల పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా పులి రమేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు పోలీసులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

### బ్రాస్‌లెట్ అపహరణ

వెంకటాపురం(ఎం) : మహాశివరాత్రి సందర్భంగా రామప్పలోని రామలింగేశ్వర స్వామిని దర్శించుకునేందుకు క్యూలో నిలుచున్న క్రమంలో తన కూతురుకు చెందిన (9.3 గ్రాముల) బంగారు బ్రాస్‌లైట్ అపహరణకు గురైందని హనుమకొండకు చెందిన కావేరి విలేకరులకు తెలిపారు. బ్రాస్‌లైట్ మిస్సింగ్‌పై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు.

# వైభవంగా మహా శివరాత్రి వేడుకలు



మడికొండలోని మెట్టుగుట్టపై బారులుదీరిన భక్తులు



వేయి స్తంభాల దేవాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి



మెట్టుగుట్టలో పూజలు చేస్తున్న అధికారులు, తదితరులు

నగరవ్యాప్తంగా మహా శివరాత్రి వేడుకలను భక్తులు శుక్రవారం వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయాల్లో అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివనామ స్మరణతో ఆలయాలు మారుమోగాయి. శివపార్వతుల కల్యాణాన్ని పండితులు కనుల పండువగా నిర్వహించారు.

- సాక్షి నెట్‌వర్క్



29వ డివిజన్ మల్లికార్జునస్వామి (కుంటిభద్రయ్య) దేవాలయంలో..



కాజీపేట శ్వేతార్కాలయంలో అభిషేకం చేస్తున్న భక్తులు



శంభునిగుడిలో స్వామిని దర్శించుకుంటున్న భక్తులు



గురుధామంలో శివపార్వతుల కల్యాణం జరిపిస్తున్న అర్చకులు



కాజీపేట కడిపికొండలో పులిహోర, పండ్లు పంపిణీ చేస్తూ..



హనుమకొండ సిద్దేశ్వరాలయంలో బారులుదీరిన భక్తులు

## విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర పర్యవేక్షణ



మడికొండ మెట్టుగుట్ట వద్ద రాత్రి విధులు నిర్వహిస్తున్న విద్యుత్ అధికారులు, సిబ్బంది

హన్మకొండ: మహాశివరాత్రిని పురస్కరించుకుని విద్యుత్ అంతరాయం లేకుండా ఎన్పీడీఎల్ అధికారులు, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సిబ్బంది నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు. జిల్లాలో, ప్రధానంగా వరంగల్ మహానగర వ్యాప్తంగా పగలు, రాత్రి భక్తులు జాగారం చేయనుండడంతో పాటు, పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో విద్యుత్ సరఫరాలో ఆటంకాలతో ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేందుకు శైవ క్షేత్రాల వద్ద ఏడీ, ఏఈ స్థాయి అధికారులు, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సిబ్బంది అక్కడే ఉండే పర్యవేక్షిస్తున్నారు. విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవడంతో పాటు ఏమాత్రం సమస్య ఉత్పన్నమైన వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరించేందుకు దేవాలయాల వద్ద విధులు నిర్వహించారు.

## ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన

ఐనవోలు: ఐనవోలు జాతరలో స్టాల్స్ ఏర్పాటు చేసి హెచ్‌ఐవీ ఎయిడ్స్ నియంత్రణపై ప్రజలకు అధికారులు అవగాహన కల్పించారు. మారీ వరంగల్, వైఆర్‌జీ, లింక్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో భక్తులకు కరపత్రాలు పంపిణీ చేశారు.

## గుణాత్మకమైన విద్యను అందించాలి

మామునూరు: విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించి వారి ఉన్నతికి ఉపాధ్యాయులు కృషి చేయాలని టీఎస్‌ఎస్పీ కృష్ణవేణి హైస్కూల్ మెనేజింగ్ డైరెక్టర్ పట్నాల శ్రీనివాస్ సూచించారు. మామునూరు టీఎస్‌ఎస్పీ నాలుగో బెటాలియన్ ప్రాంగణంలోని కృష్ణవేణి హైస్కూల్‌లో ప్రిన్సిపాళ్లు సత్యనారాయణ, శిరీష, రాజేంద్రప్రసాద్, సుజురత సుల్తానా ఆధ్వర్యంలో స్కూల్ వార్షికోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించి, ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని చెప్పారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు మాలతి, వి.రవీందర్, కల్యాణ్‌రామ్, ఆసియాఫారుఖీ, పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు ఇనుగాల జోగిరెడ్డి పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న శ్రీనివాస్

## బొడ్రాయి ప్రతిష్ఠకు భూమిపూజ



ఎస్‌ఆర్‌నగర్‌లో బొడ్రాయి ప్రతిష్ఠకు భూమిపూజ చేస్తున్న కమిటీ సభ్యులు

వరంగల్: నగరంలోని 14వ డివిజన్ ఎస్‌ఆర్‌నగర్‌లో శ్రీభూలక్ష్మి సమేత భువనేశ్వరస్వామి బొడ్రాయి ప్రతిష్ఠకు శుక్రవారం వేద పండితుడు నిత్య నిర్మలానంద యోగేశ్వరస్వామి (సిద్ధాంతి), పురోహితుడు రాచర్ల రాజు ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్రాయి కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈనెల 11న హోమాలు, జలాధివాసం, 12న అభిషేకాలు, కుంకుమార్చనలు, ధాన్యాదివాసం, 13న యంత్ర విగ్రహ ప్రతిష్ఠ, పూర్ణాహుతి, శ్రీభూలక్ష్మి భువనేశ్వరస్వామి శాంతి కల్యాణం, అన్నప్రసాద వితరణ నిర్వహించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, నగర కార్యదర్శి బాషుమియా, ప్రతిష్ఠ కమిటీ సభ్యులు కేతిరి రాజశేఖర్, అంబాల సత్యం, పసులాది మల్లయ్య, ముదుసు నర్సింహ, తాళ్లపెల్లి రాహేలా, మచ్చర్ల స్టాలిన్, కొత్తకొండ రాజు, దామెర కృష్ణ, ఆడెపు అశోక్, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇంతియాజ్, ఎస్‌ఆర్‌నగర్ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్‌బోర్డు ఆస్తులను పరిరక్షించాలి

ఖిలా వరంగల్: వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన ఈద్గా, కబ్రస్థాన్, మసీదులను పరిరక్షిస్తూ అభివృద్ధికి కృషి చేయాలని తవక్కల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్, ఫోర్ట్‌రోడ్డు ఈద్గా, మసీదు ప్రతినిధి ఎంఏ.జబ్బార్ కోరారు. హనుమకొండ ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా షరీఫ్‌ను శుక్రవారం కలిసి విజ్ఞప్తి చేశారు. ఈనెల 11న ప్రారంభమయ్యే రంజాన్‌మాస ఉపవాస దీక్షలకు జిల్లా వ్యాప్తంగా మసీదులు, దర్గాలు, ఈద్గాల్లో ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ ముగ్దుం, చాంద్, హస్సన్ అలీబేగ్, మహ్మద్ మాసూక్, ఎండీ.వాహిద్, మహ్మద్‌జానీ, మహ్మద్ సర్వర్, ఇస్మాయిల్ జబీ తదితరులు పాల్గొన్నారు.



అజ్మతుల్లా షరీఫ్‌ను సన్మానిస్తున్న నాయకులు

## సిరిసిల్ల రాజయ్యకు సన్మానం



రాజయ్యను సన్మానిస్తున్న న్యాయవాదులు, తదితరులు

హన్మకొండ: రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యను గజమాలతో ఆయన ఆత్మీయులు ఘనంగా సన్మానించారు. హనుమకొండ ఎక్సైజ్ కాలనీలోని స్వాగత్ గ్రాండ్‌లో న్యాయవాదుల ఆధ్వర్యంలో సిరిసిల్ల రాజయ్య సన్మాన కార్యక్రమాన్ని గురువారం రాత్రి నిర్వహించారు. ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్.నాగరాజు, రిటైర్డ్ డీఎస్పీ మునిగాల విలియం, న్యాయవాదులు మునిగాల రవీంద్ర, కనకం రమేష్, నోముల నరేందర్ యాదవ్, కొండపాక కృష్ణ, గంధం శివ, శ్రీనివాస్, నాగభూషణం, గుర్రపు బాబు, ఐలయ్య, డేవిడ్ రాజ్‌కుమార్, సుభాష్, నరేందర్, ప్రేమ్‌కుమార్, భాస్కర్, కొట్టె రమేష్, సురేందర్, భాగ్యమ్మ, కొట్టె సృజన తదితరులు పాల్గొన్నారు.

## ఎండాకాలంలో కీర దోసకు భలే గిరాకీ

- ఉష్ణోగ్రతల నుంచి ఉపశమనానికి దోసకాయలు
- ఆసక్తి చూపుతున్న ప్రజలు

కాజీపేట: వేసవికాలం ఆరంభంలోనే ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండడంతో దోసకాయలకు గిరాకీ పెరిగింది. అందులో కీరదోసను తినేందుకు ప్రజలు ఎక్కువ మక్కువ చూపుతున్నారు. వేసవికాలంలో చల్లదనం కోసం కాయలు, పండ్లు, జ్యూస్‌ల వైపు మొగ్గుచూపుతున్నారు. మధ్యాహ్నం వేళల్లో దోసకాయలు, పుచ్చకాయలు ఎక్కువగా తినడానికి జనం ఆసక్తి చూపుతున్నారు. ఎండలో తిరిగిన తర్వాత చల్లదనాన్నిచ్చే కాయలు తినడం వల్ల శరీరంలో ఉష్ణోగ్రత తగ్గి ఉపశమనం కలుగుతుంది. దోసకాయలు మార్కెట్‌లో కిలోకు రూ.20 నుంచి 40 వరకు ధర పలుకుతోంది. తోపుబండ్లపై కీరదోసకు కారం, ఉప్పు కలిపి విక్రయించే వ్యాపారులు కాయకు రూ.10 చొప్పున వసూలు చేస్తున్నారు. కీరదోసకు ఎండకాలంలో ప్రజల నుంచి మంచి ఆదరణ ఉంది. తోపుడు బండ్లపై కీరదోసను విక్రయించే వారు నగరంలో దాదాపు 150 మందికి పైగానే ఉంటారు. వారంత సీజనల్ వ్యాపారం చేస్తుంటారు.



కాజీపేటలో కీరదోస బండి

## వైభవంగా ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం



సాంస్కృతిక సమ్మేళనంలో రాకేష్‌రెడ్డి, తదితరులు

హన్మకొండ కల్చరల్: హనుమకొండ హయగ్రీవాచారి మైదానంలో ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్‌రెడ్డి ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనాన్ని శుక్రవారం రాత్రి నిర్వహిస్తారు. డాక్టర్ ఎల్‌వీ.గంగాధరశాస్త్రి, రాధామనోహర్ దాస్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి, సినీ గాయకులు వందేమాతరం శ్రీనివాస్, సంగీత దర్శకుడు చరణ్‌అర్జున్, రచయిత, గాయకుడు ఎల్లన్న, వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి పాల్గొని జ్యోతిప్రజ్వలనం చేశారు. ఈ సందర్భంగా రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతీఏడాది మాదిరిగానే ఈసారి కూడా ఆధ్యాత్మి సమ్మేళనాన్ని నిర్వహించినట్లు వివరించారు. ఓరుగల్లు వైభవాన్ని నలుదిశలా చాటేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. సమ్మేళనంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. తొలుత శివపార్వతి కల్యాణం నిర్వహించారు. ఆధ్యాత్మిక వేత్తల ప్రవచనాలు, సప్తహారతి, నృత్య కళాప్రదర్శనలు చేయగా, సినీగాయకులు గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో సెక్రటరీ సిద్ధార్థ్, నిర్వాహక కోఆర్డినేటర్‌లు కత్తుల అభిషేక్, దీపక్, పురుషోత్తం, రవినాయక్, భూపతి రాజు, నరేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యలు పరిష్కరించాలి

హన్మకొండ: గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యలు పరిష్కరించాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి కాడబోయిన లింగయ్య యాదవ్ కోరారు. హనుమకొండ రాంనగర్‌లోని స్వగృహంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖను సంఘం నాయకులు గురువారం కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా లింగయ్య మాట్లాడుతూ గొర్రెలు, మేకల పెంపకందారులకు జిల్లా కేంద్రంలో స్థలం కేటాయించి భవనాన్ని నిర్మించాలని, ఎన్నికల హామీ మేరకు గొర్రెలకు బదులు రూ.2 లక్షల నగదు బదిలీ అమలు చేయాలని సూచించారు. గొర్రెల పంపిణీలో జరిగిన అవినీతిపై విచారణ పేరుతో నగదు బదిలీని ఆపడం సరైనది కాదని అన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెలు, మేకల పెంపకందారులకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, 50ఏళ్లు దాటిన వారికి పింఛన్లు, 70 శాతం రాయితీతో బ్యాంకులకు సంబంధం లేకుండా రుణాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బంక సరళ, గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం నాయకులు. బి.భరత్ కుమార్, జిల్లెల్ల కృష్ణమూర్తి, కొమ్మనబోయిన శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



సురేఖకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

## భద్రకాళి ఆలయంలో కిషన్‌రెడ్డి పూజలు



అమ్మవారి సన్నిధిలో కిషన్‌రెడ్డి, తదితరులు

హన్మకొండ కల్చరల్: కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి కుటుంబ సమేతంగా భద్రకాళి దేవాలయాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారిని ఆలయ ఈఓ శేషుభారతి, అర్చకుడు భద్రకాళి శేషు పూర్ణకుంభంతో స్వాగతించారు. తొలుత ఆదిశంకరులు, వల్లభగణపతిని కిషన్‌రెడ్డి దర్శించుకుని భద్రేశ్వరస్వామికి అభిషేకం, అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం ఆయనకు అర్చకులు మహాదాశీర్వచనం అందించి, శేషవస్త్రాలు అందజేశారు. అలాగే, హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, నేతలు మార్తినేని ధర్మారావు, ప్రేమేందర్‌రెడ్డి, కొండేటి శ్రీధర్, సత్యపాల్‌రెడ్డి, కీర్తిరెడ్డి, రావు పద్మ, గంట రవికుమార్ పూజలో పాల్గొన్నారు. భద్రకాళి అమ్మవారికి 50గ్రాముల 870మిల్లీగ్రాములు బంగారు కాసుల పేరును ఈఓ శేషుభారతికి డాక్టర్ సురేష్, డాక్టర్ స్వాతి దంపతులు అందజేశారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నగరవ్యాప్తంగా శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈమేరకు మహిళలను సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అతివలు అవనిలో సగం అని కొనియాడారు. పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు.

- సాక్షి నెట్‌వర్క్



ఇస్రో డీడీ మంజుశర్మను సన్మానిస్తున్న నిట్ అధ్యాపకులు



వరంగల్ మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్‌లో మహిళా కానిస్టేబుళ్లను సన్మానిస్తున్న ఇన్‌స్పెక్టర్ మల్లయ్య



హసన్‌పర్తి: పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న వాసవి క్లబ్ సభ్యులు



మడికొండ ప్రాథమిక పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించిన సిబ్బంది



కార్పొరేటర్ వసంత, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సరళను సన్మానిస్తున్న ఇందిరానగర్‌వాసులు



కార్మికులను సన్మానిస్తున్న సీకేఎం కళాశాల ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు



కాజీపేట బాపూజీనగర్‌లో మహిళలను సన్మానిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



వరంగల్: సిటీ స్పెషల్ బ్రాంచ్ విభాగంలో మహిళలను సన్మానిస్తున్న అధికారులు

## దేవాలయాభివృద్ధికి కృషి చేసిన వారికి సన్మానం



హన్మకొండ కల్చరల్: వేయిస్తంభాల దేవాలయ అభివృద్ధిలో తనదైన పాత్ర పోషించిన ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సన్మానించారు. దేవాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో స్థపతి శివకుమార్, నిర్మాణంలో పాలుపంచుకున్న శిల్పులు, డాక్యుమెంటేషన్ మార్కింగ్ కీలకంగా వ్యవహరించిన ఏఎస్‌ఐ అధికారులు, ఉద్యోగులు, ఇంటాక్ కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారావును కిషన్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎంపీ పసునూరి దయాకర్, హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ పాల్గొన్నారు.